# సత్యమొక్కటే
## దర్శనాలు వేరు
### టాగోర్ గాంధీ సంవాదం

సేకరణ, సంకలనం

ఆర్. కె. ప్రభు

రవీంద్ర కేలేకర్

ఇంగ్లీషు నుంచి తెలుగు అనువాదం

వాడ్రేవు చినవీరభద్రుడు

ఎమెస్కో

## విషయసూచిక


| | అధ్యాయం | | పేజీ. |
|---|---|---|---|
| | ముందుమాట | కాకాసాహెబ్ కాలేల్కర్ | 11 |
| 1. | తొలి పరిచయాలు | | 21 |
| 2. | మహాత్ముడంటే ఎవరు | రవీంద్రనాథ టాగూర్ | 25 |
| 3. | విముక్తాత్ముడు | రవీంద్రనాథ టాగూర్ | 29 |
| 4. | గురుదేవుల భయాలు | | 31 |
| 5. | సహాయనిరాకరణం కూడా ఒక హింసారూపమే | రవీంద్రనాథ టాగూర్ | 35 |
| 6. | ఇంగ్లీషుమాధ్యమం తెచ్చిన ముప్పు | ఎమ్.కె. గాంధీ | 40 |
| 7. | రామ్మోహనరాయ్ మరుగుజ్జుకాడు | రవీంద్రనాథ టాగూర్ | 42 |
| 8. | ఇంగ్లీషువిద్య | ఎమ్.కె. గాంధీ | 48 |
| 9. | కవీశ్వరుడి ఆత్రుత | ఎమ్.కె. గాంధీ | 51 |
| 10. | సత్యశంఖారావం | రవీంద్రనాథ టాగూర్ | 56 |
| 11. | గొప్ప కాపలాదారు | ఎమ్.కె. గాంధీ | 80 |
| 12. | చర్ఖా పూజ | రవీంద్రనాథ టాగూర్ | 87 |
| 13. | కవీ, రాట్నమూ | ఎమ్.కె. గాంధీ | 104 |
| 14. | బీహారు భూకంపం | రవీంద్రనాథ టాగూర్ | 111 |
| 15. | విశ్వాసానికీ, మూఢవిశ్వాసానికీ మధ్య | ఎమ్.కె. గాంధీ | 113 |
| 16. | పరస్పరప్రశంసలు | | |
| | గురుదేవులకు నివాళి | ఎమ్.కె. గాంధీ | 116 |
| | మహాత్మాగాంధీ | రవీంద్రనాథ టాగూర్ | 116 |
| | నిజమైన మానవుడు గాంధీ | రవీంద్రనాథ టాగూర్ | 123 |
| 17. | తుది విన్నపం ప్రతిస్పందన | ఎమ్.కె. గాంధీ | 127 |
| 18. | మరికొన్ని ప్రశంసలు | రవీంద్రనాథ టాగోర్ | 130 |
| | సత్యమొక్కటే, దర్శనాలు వేరు | వాడ్రేవు చినవీరభద్రుడు | 143 |

## అధ్యాయం 1

# తొలి పరిచయాలు

**తా**ను పుట్టిన దేశంలో స్థిరపడే ఉద్దేశం మీద మహాత్మాగాంధీ 1915 జనవరిలో దక్షిణాఫ్రికానుంచి భారతదేశానికి తిరిగి రావటానికి ముందు ఆయనా, గురుదేవులు టాగోర్ భారతదేశంలోకానీ మరే దేశంలోకానీ ఒకరినొకరు కలుసుకున్నట్టు మనకెటువంటి సమాచారమూ లేదు. గాంధీజీ జనవరి 9న బొంబాయిలో అడుగు పెట్టినతర్వాత పోర్‌బందర్‌లో తన ఇంటినీ, కథియవాడ్‌లో తన స్నేహితుల్నీ కలుసుకున్నాక, నేరుగా శాంతినికేతన్‌కు వెళ్లిపోయారు. అక్కడికి వెళ్లడంలో ఆయన ముందు మూడు ఉద్దేశాలున్నాయి. మొదటిది 'ఫీనిక్స్ కుటుంబం' సభ్యుల్ని కలుసుకోవటం. ఆయన దక్షిణాఫ్రికాలో ఉండగా ట్రాన్స్‌వాల్‌లో ఫీనిక్స్ వద్ద ఒక ఆశ్రమం నెలకొల్పారు. దక్షిణాఫ్రికా వదలిపెట్టేముందు దాన్ని మూసేసారు. ఫీనిక్స్ కుటుంబమంటే అక్కడి విద్యార్థులూ, సిబ్బందీను. వారికోసం గాంధీజీ తగిన ఏర్పాట్లు చేసేదాకా, వారికి శాంతినికేతన్‌లో ఆశ్రయం కల్పించాలని దీనబంధు సి.ఎఫ్. ఆండ్రూస్ కోరిన ప్రకారం టాగూర్ అంగీకరించాడు. తద్వారా వారి విషయం మీద గాంధీజీకి ఆందోళన లేకుండా సహాయపడ్డారు. ఈ కొత్తస్థలంలో తన సహచరులు ఏ విధంగా ఉన్నారో చూడాలనీ గురుదేవులకు వ్యక్తిగతంగా ధన్యవాదాలు చెప్పుకోవాలనీ గాంధీజీ భావించారు. అంతేకాకుండా గురుదేవులు నడుపుతున్న గొప్ప విద్యాసంస్థ ఏ విధంగా పనిచేస్తుందో స్వయంగా చూడాలని కూడా కోరుకున్నారు. ఫిబ్రవరి 5న కస్తూర్బాతో కలిసి గాంధీజీ శాంతినికేతన్ చేరుకున్నారు. కాని దురదృష్టవశాత్తూ అప్పటికి కొద్దిరోజుల ముందే గురుదేవులు కలకత్తా వెళ్లిఉన్నారు. గాంధీజీ కొంతకాలం పాటు శాంతినికేతన్‌లో ఉండాలనుకున్నారు కానీ వారంరోజులు గడిచాయో లేదో గోపాలకృష్ణ గోఖలే

## అధ్యాయం 2

# మహాత్ముడంటే ఎవరు

## రవీంద్రనాథ టాగూర్

(4, డిసెంబరు 1922 న సబర్మతిలోని సత్యాగ్రహ ఆశ్రమవాసుల్ని ఉద్దేశించి గురుదేవులు టాగోర్ చేసిన ప్రసంగం. అప్పట్లో గాంధీజీ కారాగారంలో ఉన్నారు.)

**రెం**డేళ్ల కిందట నేనీఆశ్రమాన్ని సందర్శించడానికి అహ్మదాబాదు వచ్చినప్పుడు మహాత్ములు కూడా ఇక్కడ ఉన్నారు. నేనప్పుడు మీతో సంతోషంగా గడిపాను. మరోసారి ఇక్కడికి వస్తే బాగుణ్ణని అప్పట్లోనే కోరుకున్నాను. ఈరోజు మీమధ్య మహాత్ములు లేకపోవడం మీకెంత వ్యాకులత కలిగిస్తున్నదో నాకు తెలుసు. నేను సెలవు తీసుకునే ముందు మళ్లా ఒకసారి ప్రసంగించాలని కూడా మీరెంతగానో కోరుకుంటున్నారనీ నాకు తెలుసు. అందుకని నాలుగు మాటలు మాట్లాడాలనుకుంటున్నాను. కానీ క్లుప్తంగానే మాట్లాడతాను.

మీరంతా ఈ ఆశ్రమంలో త్యాగభరిత జీవితం జీవిస్తున్నారు. మీరు అనుసరిస్తున్న ఈ ఆత్మశిక్షణ ప్రాధాన్యమేమిటో మీరంతా తెలుసుకోగలిగారనే భావిస్తున్నాను. త్యాగంగా పరిణమించే ఏ శిక్షణకైనా సత్ప్రభావం తప్పకుండా ఉంటుంది. అందులో నకారాత్మకమైంది ఏదీ ఉండదు. కాని త్యాగాన్ని దానికదే ఒక పరమగమ్యంగా భావించే ఆలోచన సరైంది కాదు.

త్యాగం తాలూకు నిజమైన అర్థమేమిటి? మనుషులకు సంబంధించినంత వరకు దాని అర్థం ఏమిటంటే, దేహానికి సంబంధించిన జీవితం ఉత్తమజీవితం కాదనీ, ఆత్మకు సంబంధించిన జీవితమే అత్యుత్తమమైందనీ. మనం తక్కిన పశుపక్షాదులతో పంచుకునే ఈ భౌతికప్రపంచం మాత్రమే ఏకైకప్రపంచం కాదు. మనలో మరింత

## అధ్యాయం 3

# విముక్తాత్ముడు

## రవీంద్రనాథ టాగూర్

'**మ**హాత్మాగాంధీ గురించి మీరేమనుకుంటున్నారు?'

'మహాత్మాగాంధీ గురించి నేనేమనుకుంటున్నానా?' ఆ తాత్త్విక కవీశ్వరుడు స్పష్టంగా చెప్పడం మొదలుపెట్టాడు. 'ఎందుకు? నేను గాంధీ గురించి ఎప్పుడూ ఉన్నతంగానే భావిస్తాను. ఆయన గొప్ప మనిషి. మహాత్ముడు. ఈ రోజు లక్షలాదిమంది భారతీయుల మీద అపార ప్రభావం చూపిస్తున్నాడు.'

'ఆయన విజయరహస్యమేమిటి?'

'గాంధీజీ విజయరహస్యం ఆయన ఆధ్యాత్మిక శక్తిలోనూ, నిర్విరామ ఆత్మ బలిదానం లోనూ ఉంది. చాలామంది ప్రజానాయకులు స్వార్థప్రయోజనాల కోసం త్యాగాలు చేస్తారు. రేపు తాము పొందబోయే ఆకర్షణీయమైన లాభాలకు అదొక పెట్టుబడి లాంటిది. కానీ గాంధీజీ అందుకు విరుద్ధం. ఆయన ఉదాత్తత అద్వితీయమైంది. ఆయన జీవితం త్యాగానికి మరోపేరు. ఆయన స్వయంగా త్యాగమూర్తి. ఆయన ఎట్లాంటి అధికారాన్నిగానీ, పదవిని కానీ, సంపదను కానీ, పేరుగానీ, కీర్తిగానీ ఏదీ కోరుకోడు. మొత్తం భారతదేశ సింహాసనాన్ని ఆయన ముందు పెట్టి కూర్చోమనండి, ఆయన సుతరామూ ఒప్పుకోడు. పైగా ఆ సింహాసనానికున్న వజ్రాలన్నీ అమ్మేసి ఆ డబ్బు పేదలకు పంచిపెట్టేస్తాడు. అమెరికాలో ఉన్న డబ్బంతా ఆయనకు ఇవ్వజూపండి. అది మానవాళిని ఉద్ధరించడానికి పనికొచ్చే ఏదోఒక ప్రయత్నం కోసం కాకపోతే ఆయన దాన్నెంతమాత్రం స్వీకరించడు. ఇతరులకు ఏదైనా ఇవ్వడం కోసమే ఆయన ఆత్మ ఎప్పటికీ ఆరాటపడుతూ ఉంటుంది. అందుకు ప్రతిఫలంగా ఆయనేదీ ఆశించడు. చివరకు కృతజ్ఞతలు కూడా. ఇందులో అతిశయోక్తి లేదు. నాకాయన గురించి బాగా తెలుసు. ఆయన బోల్పూర్‌లో మా పాఠశాలకు